శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురికాకుండా రక్షించాలి !



**కావలి, జులై 23 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గంలోని పట్టణంలో, వివిధ మండలాలలో ప్రభుత్వానికి సంబంధించిన గుంటలు, కాలువలు, పోరంబోకు భూములు కబ్జాలకు గురికాకుండా ఆయా శాఖల అధికారులు సంరక్షించాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. కావలి ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఆదివారం కావలి నియోజకవర్గ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా ప్రభుత్వ కాలువలు, స్మశానాలు, గుంటలు, చెరువు పోరంబోకు స్థలాలు ఎవరైనా ఆక్రమిస్తే వెంటనే వాటిని అధికారులు స్వాధీనం చేసుకోవాలని ఆయన కోరారు. పదేపదే పత్రికలలో ఇలాంటి కబ్జాలకు గురైనట్లు ఆరోపణలు వస్తున్నాయన్నారు. అందుచేత అధికారులు అందరు స్పందించి ప్రభుత్వ స్థలాల్ని రక్షించాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. ఈ సమావేశంలో కావలి ఆర్డీవో, మున్సిపల్ స్పెషలాఫీసర్ వి.కె.శీనానాయక్ మాట్లాడారు. కాలువలు, వంకలు, వాగులు, గుంటలు,స్మశానాలు ఆక్రమణలకు గురైనట్లు, అక్రమ లేఅవుట్ల నిర్వాహకులు వీటిని కబ్జా చేస్తున్నట్లు ఫిర్యాదులు తరచుగా అందుతున్నాయన్నారు. వీటిపై జిల్లా కలెక్టర్ చాలా సీరియస్‌గా వున్నారన్నారు. ఎవరి శాఖల పరిధిలోని వచ్చే ప్రభుత్వానికి సంబంధించిన ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సిన బాధ్యత ఆయా శాఖల అధికారులపై ఎంతైనా వుందన్నారు. కబ్జా చేసిన వారిపై పోలీస్ స్టేషన్లలో వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయించాలన్నారు. ప్రభుత్వ ఆస్తులు అక్రమార్కులు కబ్జా చేస్తున్నా పట్టించుకోని అధికారులపై కఠిన చర్యలు వుంటాయని హెచ్చరికలు చేశారు. కాలువలు, వంకలు, గుంటలు,స్మశాన వాటికలు తదితర ప్రభుత్వ ఆస్తులు రెవెన్యూ శాఖ ఒక్కటే పరిరక్షించాలంటే కుదరదన్నారు. రెవెన్యూ శాఖకు చాలా పనులు వున్నాయన్నారు. అందుచేత మున్సిపల్, ఇరిగేషన్, ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు వారి శాఖల పరిధిలోకి వచ్చే ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఇందులో ఎటువంటి మొహమాటాలు లేవన్నారు. పత్రికలలో ఇలాంటివి చోటుచేసుకుంటే సంబంధిత శాఖల అధికారుల నిర్లక్ష్యంపై వెంటనే చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. కావలి ఎమ్మెల్యే దృష్టికి కూడా తీసుకొస్తున్నామని సహకరించాలని కోరారు. తుమ్మలపెంట రోడ్డులో నీటి గుంటలు, రోడ్డు పోరంబోకు స్థలాలు,స్మశాన వాటికలు కబ్జాకు గురయ్యాయని పత్రికలలో వస్తున్నాయన్నారు. తుమ్మలపెంట రోడ్డులో ఉత్తర, దక్షిణ కాలువలు రియల్టర్లు ఆక్రమించుకున్నారని ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయన్నారు. ఇరిగేషన్ శాఖ అధికారుల నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే, ఆర్డీవోలు మండిపడ్డారు. కావలి డిఎస్పీ వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ కిరణ్,మండలాలతహశీల్దార్లు, ఎంపిడివోలు, వివిధ శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు. అన్ని శాఖల పరిధిలోని సమస్యలపై చర్చించారు.

## కాలికాపరమేశ్వరి రూపంలో అంకమ్మతల్లి



**విడవలూరు, జులై 23,ప్రభాతవార్త** విడవలూరు గ్రామ దేవతగా వెలసి ఉన్న శ్రీ అంకమ్మ తల్లికి ఆదివారం అత్యంత వైభవంగా ఉదయం నుంచి పూజలు నిర్వహించారు. రాత్రి కుంకుమార్చన, పూలంగ సేవ చేయడంతో అమ్మవారు కాలికాపరమేశ్వరి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్త భజన మండల బృందం వారిచే భక్తి గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఉభయ కర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బాడ్మింటన్‌టోర్నమెంట్‌ను ప్రారంభించిన మంత్రి కాకాణి



-నగరంలో రాష్ట్రస్థాయి పోటీల నిర్వహణ అభినందనీయం

-రాష్ట్రంలో గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకు ఆడుదాం ఆంధ్రా

-రాష్ట్రవ్యవసాయ శాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వెల్లడి



**నెల్లూరు,జులై23 ప్రభాతవార్త-విద్య** ఆదివారం నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి ఇండో ర్ స్టేడియంలో అండర్-17 బాడి మ్మంటన్ రాష్ట్రస్థాయి బాలబాలిక పోటీలు ఘనంగా ప్రారంభమైయ్యాయి. ఈ ప్రారంబోత్స వ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి పాల్గొని రిబ్బన్‌కట్‌చేసి పోటీలను లాంఛనంగా ప్రారం భించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు నగరంలో రాష్ట్రస్థాయి బాడ్మింటన్ పోటీలు నిర్వహిం యటం అన్నీ జిల్లాలనుండి క్రీడాకారులు, అఫిషియల్స్ పాల్గొనటం అభినందీయమన్నారు. గతంలో కూడా పలు జాతీయ, అంతర్జాతీయ పోటీలకు నెల్లూరు వేదికగా ఉందని గురు _చేశారు. తాను జెడ్పీ చైర్మన్‌గా ఉన్న సమయంలో కూడా క్రీడలను ప్రోత్స హించేందుకు జెడ్పీ కప్‌ను ప్రతిఏటా నిర్వహించేవారిమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కూడా క్రీడల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపోందించటం జరిగిందన్నారు. సిఎం కప్ ద్వారా అనేక క్రీడలను ప్రోత్స హించటం జరిగిందన్నారు. ప్రస్తుతం ఆదుదాం ఆంధ్రా ద్వారా గ్రామీణప్రాంతాల్లో క్రీడాకారులను, క్రీడలను ప్రోత్స హించటమే లక్ష్యంగా దాదాపు 3 లక్షలకుపైగా మ్యాచ్‌లను నిర్వహించేందుకు చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. తమ ఆప్తమిత్రుడు ముక్కాల ద్వారకానాద్ దృడ సంకల్పంతో ఈ మ్యాచ్‌ల నిర్వహణలో పాలుపంచుకోవం గర్వకారణమన్నారు. అనంతరం బ్యాడ్మింటన్ అసోసియషన్ రాష్ట్ర అధ్యక్షులు ముక్కాల ద్వారకానాద్ మాట్లాడుతు గత 25 సంవత్స రాలుగా బాడ్మింటన్ క్రీడ అభివృద్ధికి తీసుకున్న నిర్ణయాల ఫలితంగా నేడు జిల్లాలోని క్రీడాకారులు జాతీస్ధాయిలో సత్తా చాటుతున్నారన్నారు. రానున్న రోజుల్లో మండలస్ధాయి, గ్రామస్ధాయి లో బాడ్మింటన్‌ను బలోపేతం చేసేందుకు కృషిచేస్తామని హామీ ఇచ్చారు. గత అనేక సంవత్స రాలుగా తమ అసోసియేషన్ ఆద్వర్యంలో జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో సత్తా చాటిన క్రీడాకారులకు, క్రీడా గురువులకు పురస్కరాలు అందిస్తూవారిని ప్రోత్స హించంటం జరిగిందన్నారు. రాష్ట్ర నలుమూలలనుండి ఈ పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులను ఆయన శుభాకాంక్షలు తెలిపారు. మూడురోజులపాటూజరిగే ఈ టోర్నమెంట్‌లో క్రీడాకారులు స్వేచ్చగా ఆడేందుకు అవసరమైన అన్నీ సదుపాయాలు చేయటం జరిగిందన్నారు. అనంతరం లాంచనంగా పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి అంకమ్మచౌదరి, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్, సెట్నల్ సిఈఓ నాగరాజకుమారి, చీఫ్‌కోచ్ ఆర్‌కె.యతిరాజ్, సూపరిండెంట్ విజయ్‌కుమార్, అసోసియేషన్ సభ్యులు వంశీ, వెంకటేశ్వర్లు, సుధాకర్, ప్రసాద్‌రావు, రామ్మోహన్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మృత్యు కుహరంగా సర్వేపల్లి : సోమిరెడ్డి విమర్శ



**పొదలకూరు జులై 23 ప్రభా తవార్త** సర్వేపల్లి నియోజకవర్గాం మృత్యుకుహరంగా మారి పోయిం దని ,ప్రజల్ని రక్షించాల్సిన పోలీ సులు ప్రాణాలు తీస్తున్నారని మాజీ మంత్రి తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహ న్‌రెడ్డి మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు.పొదలకూరు పట్టణంలో పాతఫైర్ ఆఫీస్ పక్కన ప్రాంతీయ టిడిపి కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించేందుకు ఆయన విచ్చేశా రు.ఎన్‌టి ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు.అనంతరం విలేఖర్లతో మాట్లాడుతు పొదల కూరులో టిడిపి కార్యాలయం ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. 2014 నుండి పొదలకూరులో కార్యాలయంలో ఉండేదని తోడేరు రెడ్డి రెండోసారి ఎమ్మె ల్యే కాగానే ఆ భవన యజమానిని బ్లాక్ మెయిల్ చేసి ఒత్తిడి తెచ్చి ఖాళీ చేయించారని అన్నారు.ఇప్పుడు ఎంతో సౌకర్యవంతమైన భవనం నేర్మించడం ఇంటి యజమానికి కృతజ్ఞతలు తెలిపారు.వైసిపి పాలనలో ప్రజలకు రక్షకులుగా వ్యవహారించాల్సినన పోలీసులు కొందరు భక్షకులుగా మారిపోయారని ఎన్నో దారుణాలకు పాలుపడ్డారని అన్నారు.వెంకటాచలం పోలీస్‌స్టేషన్ పరిధిలో అస్నాంకి చెందిన వ్యక్తి పోలీసుల హింస భరించలేక జీపులోంచి దూకి ప్రాణాలు వదిలాడనని అన్నారు.వెంకటాచలం సిఐ గంగాదర్‌ను సస్పెండ్ చేసి ఐజి,ఎస్‌పిలకు అభినందనలు తెలిపారు. సస్పెండ్ అయిన సిఐ గంగాదర్ ఇటీవల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై కక్షకట్టి వేదించి ప్రస్తుతం బాద అనుభవి స్తున్నాడని అన్నారు.పొదలకూరు ప్రస్తుతం పనిచేస్తున్న ఎస్ఐ ఏకంగా ముగ్గురు ప్రాణాలు తీశాడు.మరో గిరిజన యువకుడు మానసికంగా దెబ్బతినేలా చేశాడు.అట్లాగే మరొక ఘటనలో బిసి యువకడు ఎముకలు విరగగొట్టారని అన్నారు. ఆఎస్ఐ పాపాలన్నింటికి ఫలితం అనుభవించక తప్పదని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర,రావూరు రాధకృష్ణమ్మ నాయుడు, మండల అద్యక్షులు తలచిరు మస్తాన్‌బా బు, పట ్టణ అద్యక్షులు బొద్దులూరు మల్లికార్జున్‌నాయుడు, తెలుగు దేశం నాయకులు సన్నారెడ్డి సురేష్‌రెడ్డి, గుమ్మడిరాజాయాదవ్,గాలి రామకృష్ణారెడ్డి,కోడూరు పెంచల బాస్క ర్‌రెడ్డి,కలిచేటి ప్రభాకర్‌రెడ్డి ,కోవూరు ఒక్కయ్యనాయుడు, బోగులు బాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేతన్న నేస్తం విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు



**నెల్లూరు సిటీ, జులై 23,ప్రభాతవార్త** ఈహకు మించి లక్షలాది మంది హాజరై వెంకటగిరిలో జరిగిన నేతన్న నేస్తం కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి తిరుపతి జిల్లా వైసీపీ అధ్య క్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. నెల్లూరు పొదలకూరు రోడ్డులోని గెస్ట్ హౌస్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. తన ఆహ్వానం మేరకు ముఖ్య మంత్రి జగన్‌మో హన్‌రెడ్డి వెంకటగిరి సభకు హాజరై మాజీ ముఖ్యమంత్రి దివంగత ప్రజానేత నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అశేష జనవాహిని హాజరై సభ జరిగిన తీరుతో ప్రతిపక్షాలు సైతం ఆశ్చర్యపోయాయని తెలిపారు. వెంకటగిరి సభ నిర్వహణతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల నగారా మోగించారని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటపై నిలబడతారన్న నమ్మకం ప్రజల్లో కలిగిందన్నారు. సంక్షోభం మొదలైందన్న ప్రచారాన్ని ప్రజలు ఈ సభకు హాజరవడం ద్వారా తిప్పి కొట్టారని తెలిపారు.

రానున్న ఎన్నికల్లో 175 సీట్లు సాధించడమే వైసీపీ లక్ష్యం అని తెలిపారు. వెంకటగిరి ప్రజలకు వరాలు కురిపించిన సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. ఆతూరిపాడు రిజర్వాయర్ నిర్మాణం కోసం రూ.533 కోట్లు విడుదల, బీసీ భవన్, కలువాయి ఎస్సీ గురుకుల పాఠశాల తదితర అభివృద్ధి కార్యక్రమాలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పంతో త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. ప్రముఖ వెంకటగిరి పోలేరమ్మ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించడం చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. నేదురుమల్లి కుటుంబం వెంకటగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం చేసిన కృషి ప్రజలందరికి తెలుసు అన్నారు. మాటలు చెప్పడం తమకు చేతకాదని అభివృద్ధి చేసి చూపటమే తమకు తెలుసునన్నారు. ప్రజల సౌకర్యం గురించి ఆలోచించి రావూరు పెంచలకోన అభివృద్ధి కోసం కలెక్టర్‌తో కలిసి మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేశామన్నారు. 150 ఎకరాల అటవీ భూమిని పెంచలకోన అభివృద్ధి కోసం కేటాయించడం జరిగిందన్నారు. వెంకటగిరి సభకు ప్రాంతాలకు అతీతంగా నేదురుమల్లి అభిమానులు హాజరయ్యారని తెలిపారు. ఆతూరిపాడు రిజర్వాయర్‌ను మాజీ ఎమ్మెల్యే నిర్మించే ఉద్దేశం లేకపోవడంతో చీకట్లోనే శంకుస్థాపన చేశారని ఎద్దేవ చేశ్వారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన అనంతరం రివర్స్ టెండరింగ్‌తో పనులు సాధించుకున్నామని గుర్తు చేశారు. మామూళ్ళు ముట్టుకోవడంతో అభివృద్ధి పనులు సాగకుండా నాలుగేళ్లుగా అడ్డుపడ్డారన్నారు. ఇకపై వెంకటగిరి అభివృద్ధిని ఎవరు అడ్డుకోలేరని ధీమా వ్యక్తం చేశారు.

# అనారోగ్యంతోనే మృతి



**నెల్లూరు జులై 23, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఈనెల 21న సరైన వసతులు లేక, ఆక్సిజన్ అందక వైద్యసేవలు అం దించలేక ఆరుమంది రోగులు మృత్యువాత పడ్డారని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని, పలు అ నారోగ్య కారణాలతోనే వారు మరణించడం జరిగిం దని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్‌శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వెల్లడించారు. ఆదివారం నగరంలోని సర్వజన వైద్య శాలలోని ఐసియు వార్డును కాకాణి సందర్శించి వా ర్డులో రోగులకు అందిస్తున్న వైద్యసేవలను పరిశీ లించారు. ఈ సందర్భంగా మంత్రి విలేఖరులతో మాట్లాడుతూ ఈనెల 21న వైద్యశాలలో వసతులు, ఆక్సిజన్, వైద్య సేవలు సరిగా అందక ఆరుమంది రోగులు మృతి చెందారని కొంతమంది పనికట్టుకుని ప్రచారం చేయడం జరిగిందని, ఈ ప్రచారంలో వా స్తవం కాదన్నారు. ఈ సంఘటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ స్వయంగా నెల్లూరు ప్రభుత్వ ప్రధాన వైద్య శాలను సందర్శించి మృతుల కుటుంబసభ్యులతో మాట్లాడడంతోపాటు దీనిపై విచారణకు ఆదేశించడం జరిగిందని కాకాణి తెలిపారు. చనిపోయిన ఆరుగురు అనారోగ్య కారణాలతోనే మరణించారని, ఆక్సిజన్ అందక మరణించలేదని వైద్యులు నిర్ధారించార న్నా రు. జీజీహెచ్‌లో వైద్యులు 24గంటలు అందు బాటులో ఉండి రోగులను పర్యవేక్షిస్తున్నారన్నారు. ఆసుపత్రిలో వైద్యులు కొరత, సిబ్బంది కొరత, మౌళిక వసతుల కొరతలేదని, లిక్విడ్ ఆక్సిజన్ సమృద్ధిగా ఉందన్నారు. అంతే కాకుండా అదనంగా 300 ఆక్సిజన్ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. ఆసుపత్రిపై, వైద్య సిబ్బందిపై ఇలా అసత్య ప్రచారం చేయడం బాధాకరమన్నారు. ఇలా దుష్ప్రచారం చేయడం వలన ప్రజలకు మేలు జరగదన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని మంత్రి వైద్యులను ఆదేశించారు. ఈ పరిశీలనలో నుడా చైర్మన్ ముక్కాల ధ్వారకానాథ్, డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్‌కుమార్ యాదవ్, డీఎంహెచ్ఓ ఎం పెంచలయ్య, సూపరింటెండెంట్ సిద్ధానాయక్, డీసీహెచ్ఎస్ రమేష్‌నాథ్, ఆసుపత్రి వైద్యులు ఉన్నారు.

## ఐదువరోజు కామాక్షితాయి కోటికుంకుమార్చన



**బుచ్చి జులై 23 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొ న్నవాడలోని శ్రీమల్లి కార్జున స్వామి కామాక్షితాయి సన్నిధిలో జరుగుతున్న కోటికుంకుమార్చన 5 వరోజుకి చేరుకుంది.ఈ సంద ర్భంగా ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు మాట్లా డుతు నవావరణ పూజలు,గోపూ జ,వృషబార్చన,లక్ష్మీగణపతి తదితరపూజ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.స్వామి అమ్మవార్ల కోటికుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొనడం ఒ అద్భుతమైన అనుభూతిఅని ఆయన ప్రశంసించారు. కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సహకారం మరువలేనిదని అన్నారు. ఆయన ఇక్కడ జరిగే కార్యక్రమాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంటారని తెలిపారు. 5 వరోజు ఉభయకర్తలుగా పాండు రంగ అన్నదాన సత్రం చైర్మన్ వారి దంపతులు, సింహపురి ఫ్రెండ్స్ సూర్యనారాయణ దంపతులు వ్యహారించారు. పిడూరు శంకర్‌రెడ్డి దంపతులు చిట్టమూరు వెంకటరెడ్డి దంపతులు,బండి నరసారెడ్డి దంపతులు, అనేక మంది కోటి కుంకుమార్చన కార్యక్రమంలో పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు ప్రసాదాలు అందజేశారు.

# తన ఆస్తుల్ని కాపాడుకునేందుకు వైసిపిలో చేరాననడం అవాస్తవం



### మత్స్యకారుల అభ్యున్నతికి పెద్దపీట వేసిన సియం జగన్మోహన్‌రెడ్డి
### రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు

**కావలి, జులై 23 ప్రభాతవార్త** తన ఆస్తుల్ని కాపాడుకునేందుకు వైసిపిలో చేరానని పలువురు అనడం అవాస్తమని రాజ్యసభ సభ్యులు, కావలి మాజీ ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావు తెలిపారు. దాదాపు 30 సంవత్స రాల పాటు తెలుగుదేశం పార్టీలో పని చేశానని తన నిజాయితీని గుర్తించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బిసిల అభ్యున్నతికి పాటుపడేందుకు వైసిపిలోకి రావాలని ఆహ్వానించారన్నారు. తన సన్నిహితుడు విజయసాయిరెడ్డి వైసిపిలో చేరేందుకు సహకరించారన్నారు. రాజ్యసభ సభ్యులుగా తనను ముఖ్యమంత్రి అవకాశం ఇచ్చారన్నారు. అంతేతప్ప ఆస్తుల రక్షణ కోసం వైసిపిలో చేరలేదన్న వాస్తవాలను అందరు తెలుసుకోవాలన్నారు. కావలి ఆర్ఎస్ఆర్ కళ్యాణమండపంలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం కావలి నియోజకవర్గ మత్స్యకారుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బీద మస్తాన్‌రావు ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈ రాష్ట్రంలో మత్స్యకారుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారన్నారు. రాష్ట్రంలో మత్స్యకారులకు, బడుగు, బలహీన వర్గాలకు ఎన్నో పథకాలు అందజేస్తున్న సంక్షేమ ప్రదాత సియం జగన్మోహన్‌రెడ్డి అని తెలిపారు. మత్స్యకారులతో తనకు విడదీయలేని అనుబంధం వుందన్నారు. ఈ కుటుంబాలకు తాను ఎంతో రుణపడి వున్నానన్నారు. తాను ఎమ్మెల్యేగా వున్న సమయంలో రొయ్యల సాగు చేస్తున్న 550 మంది మత్స్యకారులకు ఆనాటి జిల్లా కలెక్టర్ రామ్‌గోపాల్ ద్వారా సాగు అన మతులు ఇప్పించడం జరిగిందని గుర్తు చేశారు. కావలి నియోజకవర్గంలో మత్స్యకారులతో తనకెంతో చెప్పలేని అనుబంధం వుందన్నారు. రానున్న ఎన్నికలలో జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన అవసరం వుందన్నారు. జగన్మోహన్‌రెడ్డికి, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డికి మంచి సన్నిహిత సంబంధాలు వున్నాయన్నారు. సియంగా జగన్మోహన్‌రెడ్డిని గద్దెనెక్కించాలంటే కావలిలో ప్రతాప్‌కుమార్‌రెడ్డిని మూడో సారి గెలిపించుకోవాలని ఆయన మత్స్యకారులకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ మత్స్యకారులకు జగనన్న ఎన్నో సంక్షేమ పథకాలు అందజేసి ఆదుకున్నారన్నారు. ఆయన ఎన్నికల హామీలన్ని నెరవేర్చారన్నారు. అర్హులందరికి సంక్షేమ పథకాల ఫలాలు అందజేశారన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం, ప్రజల అభ్యున్నతి కోసం మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నను చేసుకోవాలన్నారు. బీద మస్తాన్‌రావు, ప్రతాప్‌కుమార్‌రెడ్డిలు జ్యోతి ప్రజ్వలన గావించారు. వారిద్దరిని మత్స్యకారులు ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో మత్స్యకార నాయకులు గంగనగారి యాదగిరి, నాగనగారి శ్రీనివాసులు, కొమరి రాజు, ప్రళయకావేరి భాస్కర్, కొండూరు శ్రీనివాసులు, కె.గిరి, కొమరి శ్రీనివాసులు, ఎంపిటిసి శ్రీనివాసులు, తీర ప్రాంత మత్స్యకారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## ఉదయగిరిలో క్రైస్తవుల శాంతిర్యాలీ




**ఉదయగిరి జులై 23 ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలో మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న అల్లర్లకు నిరసనగా ఉదయగిరి క్రైస్తవ సోదరులు శాంతిర్యాలిని నిర్వహించారు. ఉదయగిరిలోని రంగనాయకుల గుడి దగ్గర నుండి పంచాయితీ బస్టాండ్ వరకు ఈ ర్యాలీ నిర్వహించారు.మణిపూర్‌లో జరుగుతున్న మారణకాండ సద్దుమణిగి శాంతి వాతావరణంతో రాష్ట్ర సుభిక్షంగా ఉండాలనిక్రైస్తవ సోదరులు ప్రార్ధనలు చేస్తు ర్యాలీ చేపట్టారు.ఈకార్యక్రమంలో క్రైస్తవ సోదరులు ఎల్ అశోక్‌కుమార్ ,పాస్టర్లు జక్కరయ్య, సుదీర్‌పాల్గోన్నారు.సిఐ గిరిబాబు బందోబస్తు నిర్వహించారు.

## జగనన్న కాలనీలో భూమి పూజ



**కలువాయి జులై 23 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలలో భాగంగా ఇండ్లు లేని పేదలందరికి ఇండ్ల పథకం ద్వారా ఇచ్చిన ఇంటి స్థలాలకు ఆదివారం భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి కలువాయి జడ్‌పిటిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి,ఎంపిపి ఆర్ లక్ష్మీదేవిలు పాల్గోని కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇండ్ల నిర్మాణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని లబ్ధిదారులు ప్రభుత్వం అందించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈకార్యక్రమంలో ఎంపిటిసి విజయమ్మ,కలువాయి సర్పంచ్ పెంచలమ్మ,హౌసింగ్ ఏఇ మహేష్, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌నాగరాజు లబ్ధిదారులు పాల్గోన్నారు.

## బిఎల్‌వో విధుల నుండి తప్పించండి మహా ప్రభో....

**వరికుంటపాడు,జూలై 23,ప్రభాతవార్త :** ప్రభుత్వం సంక్షేమ పథకాలను సచివాలయ వ్యవస్థ లో పనిచేసే సంక్షేమ విద్యా సహాయకులకు అత్యంత ప్రాధాన్యత నిస్తు ప్రజలలో తన ముద్ర వేయగా ,ఎన్నికల వేళలు సమీపిస్తున్నతరుణంలో బిఎల్‌వో లుగా భాధ్యతలు అప్పగించడం పై విమర్శలు వినిపిస్తున్నాయి.అటు ప్రతిపక్షాలు కూడా సంక్షేమ కార్యదర్శులు ఇంటింటికి వెళ్ళి ఓటరు నమోదు కార్యక్రమములో పాల్గొంటే ఓటర్లను ప్రభావితం చేసే అవకాశం ఉందంటూ అంసంతృప్తి ని వ్యక్తం చేస్తూ అధికార పార్టీపై విమర్శలు గుప్పిస్తున్నారు.ఓ ప్రక్క వెల్ఫేర్ అసిస్టెంట్ ల విధులు నిర్వహిస్తునే మరో ప్రక్క ఇన్‌చార్జీ డిజిటల్ అసిస్టెంట్ భాధ్యతలు మోస్తుండడం తో పాటు కొత్తగా బిఎల్‌వో లు గా అదనపు భాధ్యతలతో ఏ పనికి పూర్తి స్థాయిలో న్యాయం చేయలేక పోతున్నామంటూ తమ భాధను వ్యక్తం చేస్తున్నారు.బిఎల్‌వో లు గా వెల్ఫేర్ అసిస్టెంట్ లను నియమించవద్దని స్వయానా స్పెషల్ సిఎస్ ఏ జిల్లా కలెక్టర్లకు సర్కులర్ లు ఇచ్చినప్పటికి అవి అమలకు నోచుకోవడం లేదని వెల్ఫేర్ అసిస్టెంట్ లు తమ భాధను వ్యక్తం చేస్తున్నారు.కాబట్టి జిల్లా అధికారులు స్పందించి వెల్ఫేర్ అసిస్టెంట్ లను బిఎల్‌వో విధుల నుండి తొలగించాలనీ సిబ్బంది తో పాటు ,ప్రతి పక్షపార్టీల నాయకులు కోరుతున్నారు.

## కల్వర్టుకు మరమ్మత్తులు చేపట్టాలి



**వింజమూరు,జులై23ప్రభాతవార్త:** మండలంలోని గుండెమడకల సచివాలయ పరిధిలోని మరమ్మత్తులకు గురైన కల్వర్టు పనులను వెంటనే చేపట్టి ప్రమాదాలను నివారించాలని గ్రామస్తులు కోరారు. కొద్దిరోజుల క్రితం కల్వర్టుపై ఉన్న శ్లాబ్ పగిలిపోవడంతో గోతి ఏర్పడింది. అటువైపు వెళ్ళాలంటే రాత్రి సమయాల్లో ప్రమాదాలకు గురవుతున్నామని వాహనదారులు వాపోతున్నారు. అధికారులు స్పందించి కల్వర్టు నిర్మాణం చేయాలని గ్రామస్తులు కోరారు.

## దౌర్జన్యంపై కేసు నమోదు

**చేజర్ల,జులై23ప్రభాతవార్త:** చేజర్ల మండలం ఆదూరుపల్లికి చెందిన సంతోషమ్మ అనే మహిళపై దౌర్జన్యం చేసినందుకు గాను ముగ్గురిపైన కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కె.మరిడినాయుడు పేర్కొన్నారు. ఆదూరుపల్లికి చెందిన సంతోషమ్మ ఇంటి స్థలాన్ని ఆక్రమించుకొని తనపై దౌర్జన్యం చేశారని మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దౌర్జన్యానికి పాల్పడిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## పలు రోడ్ల మరమ్మత్తులకు గ్రీన్ సిగ్నెల్

**ఆత్మకూరు,జులై23ప్రభాతవార్త:** ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి బాధ్యతలు చేపట్టినప్పట ఇనుండి నియోజకవర్గంలో సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నారు. ఈక్రమంలో తాజాగా గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో తాను పర్యటించిన ్రపాంతాల్లో అభివృద్ధిపనులు , ్రపజలు తెలిపిన సమస్యలను ఉన్నతాధికారులకు , జిల్లా మంత్రులకు వివరించి పనులు మంజూరు చేయించడంలో సఫలీకృతులయ్యారు. గత ఎన్నో సంవత్స రాలక్రితం నిర్మించిన నందవరం నుండి నందిపాడు రహదారి అనేక జాతీయ రహదారులను కలుపుతూ సాగుతోంది. ఈక్రమంలో సింగిల్‌రోడ్డుగా ఉన్న ఈ రహదారి భారీ వాహనాల రాకపోకలతో గుంటలమయమై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళగాఆయన మంత్రులు, జిల్లా స్థాయి అధికారులతో ఈ విషయాన్ని చర్చించారు. స్పందించిన అధికారులు ఆ రహదారి మరమ్మత్తులకు 9కోట్ల రూపాయల నిధులను విడుదల చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఏఎస్‌పేట మండలం రాజవోలు నుండి ఉదయగిరి నియోజకవర్గంలోని వింజమూరు వరకు 9కోట్లు, సంగం మండలం మర్రిపాడు -వంగల్లు రహదారి 2.70కోట్లు, సంగం నుంచి కలిగిరి వరకు రహదారి మరమ్మత్తులకు 9కోట్లు నిధులు మరమ్మత్తు చేసేందుకు నిధులు మంజూరు చేయడమే కాక టెండర్లు కూడా పిలిచారు. నియోజకవర్గంలోని 135పంచాయతీల్లో జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఏర్పాటు చేసి తాగునీటిని ఏర్పాటు చేసేలా 120కోట్ల పనులు మంజూరు చేయించి సకాలంలో పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నారు. నియోజకవర్గంలోసమస్య పరిష్కారంలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతున్న ఎమ్మెల్యేవిక్రమ్‌రెడ్డికి నియోజకవర్గ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## యువకుడిపై ఇద్దరు యువకులు దాడి



**విడవలూరు, జూలై 23,ప్రభాతవార్త :** ప్రేమ వ్యవహారంలో ఇద్దరు యువకుల మధ్య తరచుగా వారం రోజుల నుంచి గొడవలు మొదలయ్యాయి. అయితే ఆదివారం పసుమర్తి వినయ్ అనే యువకుడిపై పుల్లగూర విష్ణు, పండు అనే యువకులు కలిసి కత్తితో దాడి చేశారు. చికిత్స నిమిత్తం కోవూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వివరాలు ఇలా ఉన్నాయి.. మండలం వావిళ్ళగ్రామానికి చెందిన వినయ్, విష్ణు కొద్ది రోజుల నుండి వారి మధ్య గొడవలు సాగుతున్నాయి. పూర్తి వివరాలు స్థానిక పోలీసులు విచారణలో తెలియాల్సి ఉంది.

## జనసేన రాష్ట్ర నాయకులు ఆమంచికి ఘన సత్కారం




**నెల్లూరు,జులై23 ప్రభాతవార్త-విద్య:** జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు ఆమంచి స్వాములు నెల్లూరుకు విచ్చేసిన సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్‌చెన్నారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని స్థానిక పార్టీ జిల్లా ప్రధాన కార్యాలయంలో ఆత్మీయసమేళ్లణం, సత్కారకార్యాక్రమాలను నిర్వహించారు. శాలువా కప్పి పుష్పగుచ్చాలతో ఆయననను ఘనంగా సత్కరించారు. ఈ సంధ్బంగా జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్‌చెన్నారెడ్డి మాట్లాడుతు పార్టీని బలోపేటం చేయటంలో భాగంగా నేడు ఆమంచి జిల్లాకు రావటం జరిగిందన్నారు. నేటి నుండి ఆయన జిల్లాలోని అన్నీ నియోజకవర్గాలు పర్యటించి కార్యకర్తలతో మాట్లాడనున్నారని తెలిపారు. పార్టీకోసం కష్టపడిన వారికి ఎల్లపుడూ సముచిత స్థానం దక్కుతుందన్నారు. ఆమంచి మాటా ్లడుతు జిల్లాలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలసి కట్టుగా పనిచేయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆలియా, సాయి విఠల్,శ్రీనివాసులరెడ్డి, హరికుమార్, కరీం, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి మండలంలో గడప గడపకు మన ప్రభుత్వం

**రాపూరు,జులై23ప్రభాతవార్త:** రాపూరు మండలంలో సోమవారం నుండి రెండు రోజుల పాటు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆధికారులు తెలిపారు. ఇందులో బాగంగా సోమవారం సాయంత్రం గుండవోలు సచివాలయంపరిదిలోని గుండవోలు గ్రామంలో వెంకటగిరి నియోజకవర్గం సమన్వయకర్త,తిరుపతి జిల్లా వైసిపి ఆధ్యక్షుడు,రాష్ట కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు చైర్మన్ నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి, యంఎల్‌సీ మేరిగ మురళీధర్,పెంచలకోనదేవస్థానం చైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు చిగురుపాటి ప్రసన్న, యంపీపీ కుమ్మరిగుంటప్రసన్నలు హాజరైతారని వారు తెలిపారు. 25వ తేది మంగళవారం వీరి ఆధ్వర్యంలో కంభాలపల్లి సచివాలయంపరిధిలోని కంబాలపల్లి,చెల్లటూరు,కంభాలపల్లి,కండలేరు డ్యాం పరిధిలో గడప గడపకు మన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని వారు కోరారు.

## ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామి



**కలువాయి జులై 23 ప్రభాతవార్తు:** ఆంధ్రప్రదేశ్ క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు పి నాగేశ్వరరావు వెంకటగిరి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. క్లస్టర్ రిసోర్ స్ పర్సన్‌లను విద్యాశాఖ నందు విప్లవాత్మకంగా నూతన ఉద్యోగాలను సృష్టించి క్లస్టర్ రిజర్వ్ మొబైల్ టీచర్లు గా పేరు మార్చినందుకు సిఎంకి ధన్యవాదాలు తెలిపారు.సిఆర్‌పిలకు 11 వ పిఆర్‌సి ప్రకారం 23 శాతం వేతనాలు పెంపుదల ,ఎంపిఎస్ విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయడం తదితర విషయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని నాగేశ్వరరావు తెలిపారు.ముఖ్యమంత్రి స్పందించి 23 శాతం వేతనాలు పెంపుదల త్వరలో ఉంటుందని కొద్ది రోజుల క్రితం రాష్ట్ర అద్యక్షులు ఇచ్చిన ఫిర్యాలు పరిశీలించినట్లు తెలిపామని అన్నారు. తమ డిమాండ్ల పట్ల సానుకూలంగా స్పందించి ఉద్యోగ భద్రత కల్పిస్తామని ముఖ్యమంత్రి హామి ఇచ్చారని అన్నారు.

## అఖిలభారత యాదవ్ మహా సభను జయప్రదం చేయండి



**కలువాయి జులై 23 ప్రభాతవార్త:** ఈనెల 30 న తిరుపతిలో జరిగే అఖిలభారత యాదవ్ మహాసభను జయప్రదం చేయాలని అఖిల భారత యాదవ్ మహాసంఘం జాతీయ అద్యక్షులు బుసగాని లక్ష్మయ్యయాదవ్ తెలిపారు. కలువాయిలోని గ్రామ దేవత కలువాయమ్మ సన్నిధిలో ఆయన పూజలు నిర్వహించి యాదవ్ సంఘం సభ్యులకు కరపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈనెల 30న తిరుపతిలో నిర్వహించే అఖిలభారత యాదవ్ మహాసంఘ సభను ఏడు నియోజకవర్గాలలోని ప్రజలు పాల్గోని జయప్రదం చేయాలని తెలిపారు.ఈకార్యక్రమంలో తిరుపతి జిల్లా గౌరవాద్యక్షులు పెద్దిబోయిన మునిరావు యాదవ్, ప్రచారా అద్యక్షులు చాటమునిరాజ్‌యాదవ్, కలువాయి యాదవ్ సంఘనాయకులు పాల్గోన్నారు.

## అన్ని దానాలకన్నా అన్నదానం గొప్పది




**బిట్రగుంట, జులై 23 ప్రభాతవార్త:** అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్ని దానాలకన్నా అన్నదానం గొప్పదని నేనున్నాను ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దామిశెట్టి తిరుమలకుమార్ తెలిపారు. బోగోలు మండలం ముంగమూరులో భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలోని రోగులకు, అనాధలకు ఆదివారం నేనున్నాను ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సింగంశెట్టి పూర్ణకుమార్ దాతృత్వంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం తిరుమలకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమకు తోచిన విధంగా పేదలకు సహాయం చేయాలన్నారు. టివిఎస్ మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ ఆదరణ కేంద్రంలో చిన్నారులకు భోజన వసతి కల్పించడం అభినందనీమమన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తూ అందరి మన్ననలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదరణ కేంద్రం డైరెక్టర్ కట్టుపల్లి సింహాద్రిరావు, ట్రస్ట్ సెక్రటరీ గాదిరెడ్డి హరనాథ్, సభ్యులు గాదిరెడ్డి మురళీకృష్ణ, షేక్ బాలాపకృద్దీన్, సింగంశెట్టి పూర్ణకుమార్, గాదిరెడ్డి రాజశేఖర్, రామలింగం బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధిని పరామర్శించిన రాజ్యసభ సభ్యులు బీద



**కావలి, జులై 23 ప్రభాతవార్త:** కావలి ఎయంసి మాజీ చైర్మన్, టిడిపి పట్టణ అధ్యక్షులు గ్రంధి యానాదిశెట్టిని రాజ్యసభ సభ్యులు, కావలి మాజీ ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావు పరామర్శించారు. గ్రంధి సతీమణి లక్ష్మికుమారి ఇటీవల మృతి చెందడంతో ఆదివారం వారి నివాసానికి బీద మస్తాన్‌రావు వెళ్లి పరామర్శించారు. లక్ష్మికుమారి మృతికి సంతాపం వ్యక్తం చేశారు.గ్రంధి యానాదిశెట్టి, ఆయన కుమార్తె, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, అల్లుళ్లను పరామర్శించారు. బీద వెంట వైసిపి నేతలు అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, గాదంశెట్టి వేణుగోపాల్, సువర్ణ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## సువర్ణ అక్షరాల్లో జగన్న పాలన



వింజమూరు,జులై23ప్రభాతవార్త:రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి దిశగా పాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలన చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడతాయని ఉదయగిరి వైసిపి ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని కాటేపల్లి , మాధవనగర్ గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం చిరుజల్లుల నడుమ సందడి వాతావరణంలో సాగింది. మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి స్థానిక వైసిపి నాయకులు మండాది గోవిందరెడ్డి, గురుప్రసాద్‌రెడ్డి , బండి కృష్ణారెడ్డి, మండాది బ్రహ్మారెడ్డిలు పూలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని గడపగడపను మేకపాటి సందర్శించి జగనన్న పాలనలో ప్రతి కుటుంబంపొంది సంక్షేమపథకాల వివరాలతో కూడిన కరపత్రాలను అందజేశారు. అడుగడుగునా మేకపాటి అందర్ని పలుకరిస్తూ కార్యక్రమాన్ని కొనసాగించారు. మహిళలు ఆయనకు కర్పూరహారతులు పట్టారు. స్థానిక నాయకులు ఆయన్ను శాలువాలతో సత్కరించారు. ఈసందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే నిజమైన సంక్షేమం, అభివృద్ధి అని భావించిన ముఖ్యమంత్రి ఆ దిశగా నాలుగేళ్ళుగా పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. గడిచిన నాలుగేళ్ళలో ప్రజాదరణ వైసిపికి రెట్టింపయిందన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో ప్రజల దీవెనలతో 175నియోజకవర్గాల్లో వైసిపి జెండాను ఎగురవేస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో వివిధ సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తు ప్రజల దీవెనల కోసం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని తీసుకెళ్ళాలని నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లకు దిశ, నిర్దేశం చేశారన్నారు. గడపగడపకు కార్యక్రమంలో ప్రజలు చూరుతున్న ఆదరాభిమానాలు తాను ఎన్నటికీ మరువనని, నియోజకవర్గంలోని అన్ని మండలాల సమగ్ర అభివృద్ధి జగనన్న పాలనలోనే సాధ్యమవుతుందన్నారు. నియోజకవర్గంలో ప్రస్తుతం చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అనేక సమస్యలను గుర్తించామన్నారు. కొన్ని ప్రాంతాల్లో సిసిరోడ్లు, డ్రైనేజీ, తాగునీరు అవసరాన్ని గుర్తించామన్నారు. ప్రతి సచివాలయానికి మంజూరు చేసిన 20లక్షల నిధులతోపాటు జగన్నను కలిసి నియోజకవర్గ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్ళి మరిన్ని నిధులను మంజూరు చేయించి అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, మాజీ ఎంపిపి గణపం కృష్ణకిరణ్‌రెడ్డి, మాజీ కన్వీనర్ గువ్వల కృష్ణారెడ్డి , కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి, ఎంపిటిసి సభ్యులు పల్లా పురుషోత్తం, మాజీ సొసైటీ చైర్మెన్ మద్దూరు చిన్నికృష్ణారెడ్డి, మాజీ కన్వీనర్లు మద్దూరి లక్ష్మీప్రసాద్‌రెడ్డి, మలిరెడ్డి విజయకుమార్‌రెడ్డి, నాయకులు బయపురెడ్డి విజయకృష్ణారెడ్డి, కొండపల్లి రమేష్, అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, మద్దూరు బాలకృష్ణారెడ్డి, నీలం సంజీవరెడ్డి, భోగిరెడ్డి చంద్రారెడ్డి, అన్నపురెడ్డి బాలిరెడ్డి , పంగా కొండారెడ్డి, సోషల్‌మీడియా కోకన్వీనర్ అంకినపల్లి నర్సింహారెడ్డి, ఎనిమిరెడ్డి కొండలరావ్, లెక్కల సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ భవన మరమ్మత్తులకు రూ.1.75లక్షలు నిధులు మంజూరు

**ఇందుకూరుపేట,జూలై 23,ప్రభాతవార్త :** మండలం కుడితిపాలెం గ్రామంలో ముసలారెడ్డిపాలెం అంగన్‌వాడీ భవన మరమ్మత్తులకు ఎంపీపీ నిధుల నుంచి రూ1.75 లక్షలు మంజూరు చేయడం జరిగినట్లు సొసైటీబ్యాంకు చైర్మన్ మావులూరు శ్రీనివాసులరెడ్డి తెలిపారు. దీనికి సంబంధించిన పనులను ఆదివారం పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కుడితిపాలెం సర్పంచ్ నాయుడు సురేష్, మత్స్యకార సొసైటీ చైర్మన్ సిగినం రవి, గొల్లపోతు నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## అలిచెర్లబంగారుపాళెంలో ఉచిత మెగా వైద్యశిబిరం



**బిట్రగుంట, జులై 23 ప్రభాతవార్త** బోగోలు మండలం జువ్వలదిన్నె పంచాయతీలోని అలిచెర్లబంగారుపాళెంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆదివారం కాండ్ర యువనేస్తం ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. కాండ్ర యువనేస్తం వ్యవస్థాపక అధ్యక్షులు, టిడిపి నేత కాండ్ర సతీష్‌నాయుడు సహకారంతో నెల్లూరు మెడికవర్ ఆసుపత్రి వారు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో కార్డియాలజిస్ట్, న్యూరాలజిస్ట్, ఆర్థోపెడిక్, డయాబెటాలజిస్ట్, క్యాన్సర్ వైద్యులు మాలేపాటి బాలకృష్ణ, యువరాజ్, శశిధర్‌రెడ్డి, రవీంద్రరెడ్డి సిద్ధు, అవినాష్‌లు పాల్గొని రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు ఆయా వ్యాధులకు సంబంధించి మందులు కూడా ఉచితంగా అందజేశారు. ఈ శిబిరాన్ని కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాండ్ర సతీష్‌నాయుడు అతి చిన్నవయసులోనే తన సొంత సంపాదనలో సేవా కార్యక్రమాలతో పాటు మారుమూల కుగ్రామాలైన పట్టపుపాళాలలో ప్రముఖ కార్పొరేట్ వైద్యశాలల నుంచి ప్రముఖ వైద్యులను తీసుకొచ్చి రోగులకు ఉచితంగా పరీక్షలు చేయించి మందులు పంపిణీ చేయడం ఎంతైనా అభినందనీయమన్నారు. ఈ వైద్యశిబిరంలో కాండ్ర యువనేస్తం సభ్యులు రోగులకు ఆహారం, తాగునీరు సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాలేపాటి సుబ్బానాయుడు వెంట నియోజకవర్గంకు చెందిన పలువురు టిడిపి సీనియర్ నేతలు పాల్గొన్నారు.

## ఘనంగా బొందిలి సంఘం సప్తమ వార్షికోత్సవ వేడుకలు




**కావలి, జులై 23 ప్రభాతవార్త** కావలి పట్టణ బొందిలి సంఘం సప్తమ వార్షికోత్సవ వేడుకలు స్థానిక ఎవిఎస్ కళ్యాణమండపంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఎంతగానో అలరించాయి. అనంతరం వివిధ పరీక్షలలో ఎక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులను అభినందించి సత్కరించి బహుమతులు అందజేశారు. అలాగే పదవీ విరమణ చేసిన వారిని, 70 సంవత్సరాలు పైబడిన వారిని సత్కరించి బహుమతులు అందజేశారు. బొందిలి కులస్తులు ఐక్యమత్యంగా వుంటూ సంఘం అభివృద్ధికి పాటుపడాలని సంఘం బాధ్యులు తెలిపారు.

**నూతన కార్యవర్గం....** 2023–26 సంవత్సరానికి బొందిలి సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం గౌరవాధ్యక్షులుగా ఆర్.బి.నాగరాజసింగ్, అధ్యక్షులుగా ఆర్.సీతారాంసింగ్, కార్యదర్శిగా మహేష్‌సింగ్‌లను ఎంపిక చేశారు. మిగతా కార్యవర్గాన్ని నెలలో జరిగే సమావేశంలో ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. సంఘం అధ్యక్షులు ఆర్.బి.నాగరాజుసింగ్ ఈ వేడుకలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో బొందిలి కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మణిపూర్ ఘటనపై బోగోలులో క్రైస్తవులు సంఘీభావ ర్యాలీ



**బిట్రగుంట, జులై 23 ప్రభాతవార్త** మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై, మహిళలు, గిరిజన తెగలపై, చర్చిలపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ మండల కేంద్రమైన బోగోలులో ఐక్య క్రైస్తవ సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. బోగోలు అంబేద్కర్ విగ్రహం నుండి బయలుదేరి ఈ ర్యాలీ కప్పరాళ్ళతిప్ప పోలీస్ స్టేషన్ వరకు నిర్వహించి మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలపై బిట్రగుంట పోలీస్ స్టేషన్‌లో వినతి పత్రాన్ని అందజేశారు. మండలంలోని పలు క్రైస్తవ ప్రార్ధనా మందిరాలకు చెందిన పాస్టర్లు, క్రైస్తవ సోదరులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మణిపూర్ ఘటనపై ఆ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని, ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ర్యాలీలో పాల్గొన్న పలువురు వక్తలు హెచ్చరించారు. దేశంలో క్రైస్తవ సోదరులకు, ప్రార్ధనా మందిరాలకు రక్షణ కరవైందని, క్రైస్తవ సోదరుల హక్కుల కోసం అందరు సంఘటితమై పోరాడాల్సిన అవసరం వుందన్నారు. భారతదేశం లౌకిక దేశమని ఇక్కడ అందరు సోదరభావంతో మెలగాలే తప్ప మతపరమైన దాడులు జరుగుతుంటే కేంద్రం ఎందుకు మౌనం వహిస్తుందని వారు ప్రశ్నించారు. ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ మతపెద్దలు పాల్గొన్నారు.

## గాంధీ ఆశ్రమంలో బాలగంగాధర్ తిలక్ జయంతి వేడుకలు



**ఇందుకూరుపేట, జూలై 23, ప్రభాతవార్త** మండలంలోని పల్లెపాడు పినాకిని సత్యాగ్రహ గాంధీజీ ఆశ్రమంలో బాలగంగాధర్ తిలక్ జయంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా గణేశం దయాకర్‌రెడ్డి, మహాత్మాగాంధీజీ విగ్రహానికి, పొనక, కనకమ్మ విగ్రహాలకు ఖాదీ వస్త్రము, నూలుమాల సమర్పించారు. బాలగంగాధర్ తిలక్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లులర్పించారు. కోకన్వీనర్ నెల్లూరు రవీంద్రరెడ్డి మాట్లాడుతూ నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం ఎందరో మహోన్నత వ్యక్తులు త్యాగాల ఫలితమన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో సమిధలుగా మారి ప్రస్తుత సమాజానికి స్ఫూర్తి ప్రదాతలుగా నిలిచారని అన్నారు. అటువంటి వారిలో బాలగంగాధర్ తిలక్, స్వరాజ్యం నా జన్మ హక్కు అంటూ వారి జీవితాన్నే త్యాగం చేశారని అన్నారు. తిలక్ తన మాటలతో యువతలో స్ఫూర్తిని రగిలించి స్వరాజ్య సాధన దిశగా సాధారణ ప్రజలను సైతం ముందుకు నడిపించారని అన్నారు. ఇలాంటి మహోన్నత వ్యక్తులను మన గాంధీ ఆశ్రమం తరుపున స్మరణ చేసుకోవడం అదే విధంగా విద్యార్థులలో నేటితరం యువతలో దేశభక్తులు యొక్క స్ఫూర్తిలను నింపాలని చెప్పారు. ఈసందర్భంగా స్కూల్ విద్యార్థులకు నోట్‌పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కైలాసం



**ఇందుకూరుపేట, జూలై 23, ప్రభాతవార్త** మండలంలోని కొత్తూరు పంచాయతీ అభివృద్ధి కోవూరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం ప్రచార కార్యక్రమంలో ఇచ్చిన హామీ మేరకు కొత్తూరు సచివాలయం–1లో 20 లక్షల నూతన సిమెంట్ రోడ్లు, డ్రైన్స్‌ను మంజూరు చేయడం జరిగింది. కైలాసం శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ రోడ్లు, డ్రైన్లు నిర్మించేందుకు సహకరించిన ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి మండల ప్రజల తరపున ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## మెగా వైద్య శిబిరం విజయవంతం



**కోవూరు జూలై 23 ప్రభాతవార్త :** కోవూరు మండలం లేగుంటపాడు గ్రామ పంచాయతీ పోలంరెడ్డి పద్మజ ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించిన మెగా వైద్య శిబిరం పూర్తిస్థాయిలో విజయవంతం అయింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ లేగుంటపాడు గ్రామానికి చెందిన డాక్టర్ వి. శ్రావణ్‌కుమార్ రెడ్డి గ్రామం మీద ఉన్న ప్రత్యేకమైన అభిమానంతో ఈ మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారని, దీంతో ఈ వైద్య శిబిరాన్ని లేగుంటపాడు గ్రామ ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకున్నారన్నారు. ఇందుకు శ్రావణ్‌కుమార్ రెడ్డికి గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఉచితంగా బీపీ, షుగర్, తదితర పరీక్షలు చేయడమే కాకుండా అవసరమైన వారికి పెద్దఎత్తున మందులు కూడా ఉచితంగా పంపిణీ చేశారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ శిబిరంలో వైద్యులు డాక్టర్ వి. శ్రావణ్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ అనిల్‌కుమార్, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ షీలోమ్ పర్యవేక్షణలో ప్రజలకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు కూడా పంపిణీ చేయడం జరిగింది. అనంతరం వైద్యులను గ్రామ ప్రజల తరపున ప్రత్యేకంగా శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సనత్‌రెడ్డి, మురళి, శ్రీనివాసులురెడ్డి, తదితరులు ఉన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు హక్కు నమోదు



**కోవూరు జూలై 23 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 21వ తేదీ నుంచి ఆ గస్టు 21వ తేదీ వరకు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం జరుగుతుందని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఇందులో తమ ఓటును నమోదు చేసుకోవాలని తహసీల్దార్ ఎం. పద్మజ తెలిపారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో ఆదివారం ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలకు సంబం ధించిన బీఎల్‌వోలు ఇంటింటికీ వచ్చి ఈ ఓటు హక్కు నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుంద న్నా రు. గుర్తింపు కార్డులు జాబితాలోని తప్పు ఒప్పుల సవరణ స్పష్టత లేని ఫొటోలు తొలగించి మంచి ఫొటోలు ఏర్పాటు చేయడం , ఓటరు జాబితాలో డబుల్ ఎంట్రీలు, చనిపోయిన వారి ఓట్ల తొలగింపు , ముఖ్యంగా డోర్ నెంబర్ లేకుండా ఒక్కో డోర్ నెంబర్‌పై పదుల సంఖ్యలో ఉన్న ఓట్లు పరిశీలన చేయడం, దీర్ఘ కాలంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి ఓట్లను వారి ఆదిష్టం మేరకు ఏ ప్రాంతంలో ఉంచాలో కనుక్కొని అక్కడ జాబితాలో ఉంచడం, అదేవిధంగా ఓటర్ల అభ్యర్థన మేరకు ఒక చోట నుంచి మరొక చోటకు మార్చడం, పేర్లు నియోజకవర్గాలు, చిరునామాలు, ఫోన్‌నెంబర్లు, చేర్పులు, తప్పు ఒప్పులు ఉంటే సరిచేయడం వంటి కార్యక్రమాలు ఈ నెల రోజుల పాటు జరుగుతుందని, ఈ అవకాశాన్ని ఓటర్లు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## వైభవంగా పోలేరమ్మకు పూజలు



**కోవూరు జూలై 23 ప్రభాతవార్త :** కోవూరులోని శాంతినగర్ మొదటి వీధిలో ఏర్పాటు చేసిన పోలేరమ్మ గుడి వద్ద ఆదివారం శ్రావణమాస పర్వదినాన్ని పురస్కరించుకుని పంచాయతీ మేస్త్రి తిరుపతయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా పొంగళ్లు కూడా పెట్టి అమ్మవారిని శాంతింపజేశారు. పారిశుధ్య కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రోప్ స్కిపింగ్‌కు 19 మంది ఎంపిక



**కావలి రూరల్, జులై 23 ప్రభాతవార్త** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా రోప్ స్కిపింగ్ ఆధ్వర్యంలో ఆదివారం కావలి పాతవూరులోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో జరిగిన స్త్రీ, పురుషుల రోప్ స్కిపింగ్ సెలక్షన్స్‌లో 19 మంది ఎంపికయ్యారని రోప్ స్కిపింగ్ కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ఈ రోప్ స్కిపింగ్, సైకిలింగ్ విభాగాలలో 19 మంది ఎంపిక కాగా, కష్టతరమైన డబుల్ బౌన్స్ విభాగానికి ఒక అమ్మాయి ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఇక్కడ ఎంపిక కాబడిన వారందరూ కర్నూలులో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలకు సెలెక్ట్ చేయబడుతుందని తెలిపారు. ఈ ఎంపికలో పాల్గొన్న ప్రతి ఒక్కరు మంచి ప్రతిభను రాష్ట్ర స్థాయిలో చాటి ఉన్నత స్థాయికి ఎదగాలని చెప్పారు. రోప్ స్కిపింగ్ ఎంపికలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## గాజు గ్లాసు గుర్తుకు ఓటేసి పవన్‌కళ్యాణ్‌ను ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించాలి



**కావలి, జులై 23 ప్రభాతవార్త** రానున్న ఎన్నికలలో పవన్‌కళ్యాణ్ పార్టీ గాజు గ్లాసు గుర్తుకు ఓటేసి ఆయనను ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించాలని జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ తెలిపారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని 38వ వార్డులో ఇన్‌చార్జ్ మన్నెపల్లి రుషికేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అళహరి మాట్లాడారు. జనం కోసం జనసేన చేపట్టిన కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు అందజేసి అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రజా పాలన అందించాలంటే పవన్‌కళ్యాణ్‌కే సాధ్యమన్నారు. జనసేన పార్టీ జెండాలతో నాయకులు ఇంటింటికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి సమ్మెను వెంకట సుబ్బయ్య, అధ్యక్షులు పొబ్బా సాయివిఠల్, మన్నెపల్లి రుషికేష్, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాంప్రదాయబద్దంగా పాత ధ్వజస్తంభం తొలగింపు నేడు



**కోవూరు జూలై 23 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న పురాతన కోదండరామస్వామి దేవాలయంలో ప్రస్తుతం జీర్ణోద్ధరణ పనులు వేగవంతంగా సాగుతున్నాయి. ఈ నేపథ్యం లో నూతన ధ్వజస్తంభం ఏర్పాటుకు సంబంధించి ప్రస్తుతం ఆలయ ప్రాంగణంలో ఉన్న పాత ధ్వజస్తంభాన్ని రెవెన్యూ, పోలీస్, దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో తొలగించే కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి దర్గయ్య తెలిపారు. ఆలయ పాలకమండలి ప్రత్యక్ష పర్యవేక్షణలో కూడా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఈ సందర్భంగా ఆయన వివరించారు.

## మహాశక్తి అవగాహన సదస్సు



**కోవూరు జూలై 23 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి సూచనల మేరకు ఆదివారం రామ్మూర్తి నగర్‌లోని ఆయన కార్యాలయంలో మహాశక్తి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ మహాశక్తి కార్యక్రమానికి సంబంధించి రిసోర్స్ పర్సన్‌లు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజలు, మహిళలు పడుతున్న ఇబ్బందులను ప్రజల దృష్టికి తీసుకువచ్చి తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావాలని చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేసుకోవాలని అప్పుడే మహిళా సాధికారత సాధ్యమని అనే విషయాన్ని ప్రజలకు తెలియజేయడమే ముఖ్య ఉద్దేశంగా ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ మానిఫెస్టోలో ఉన్న మహాశక్తి కార్యక్రమం గురించి ప్రజల్లో పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేలా మహిళలు పెద్దఎత్తున దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు జూగుంట స్నేహలత, పార్లమెంట్ కార్యదర్శి యాకసిరి రమణమ్మ, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు, బుచ్చి కౌన్సిలర్ తాళ్ల వైష్ణవి, పార్లమెంట్ తెలుగు మహిళా కార్యదర్శి షేక్ మెహర్నిసా, విడవలూరు మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు చలంచర్ల కామేశ్వరమ్మ, బుచ్చి మున్సిపాలిటీ మహిళా అధ్యక్షురాలు రాజమ్మ, నియోజకవర్గ మహిళా కార్యదర్శి రమా, రాధ, తదితరులు ఉన్నారు.

## సీమాంధ్ర ఎమ్మార్పీయస్ జిల్లా అధికార ప్రతినిధిగా గోవిందు రంగయ్య



**నెల్లూరుటౌన్, జూలై 23, ప్రభాతవార్త:** సీమాంధ్ర ఎమ్మార్పీయస్ శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా అధికార ప్రతినిధిగా, వెంకటగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా సంయుక్త బాధ్యతలతో పాటు పూర్తి స్వేచ్ఛను ఇస్తూ రాపూరుకు చెందిన గోవిందు రంగయ్య మాదిగను నియమించినట్లు సీమాంధ్ర ఎమ్మార్పీయస్ వ్యవస్థాపక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పందిటి సుబ్బయ్య మాదిగ ప్రకటించారు. రంగయ్య మాదిగ, మాదిగ జాతి హక్కుల కోసం రాజీ లేని పోరాటం చేయడంతో పాటు సామాజిక న్యాయం పాటిస్తూ ఇతర సామాజిక వర్గాల కోసం కూడా వారి హక్కుల కోసం పోరాడే గొప్ప నాయకుడని సుబ్బయ్య మాదిగ పేర్కొన్నారు. జిల్లా కేంద్రమైన నెల్లూరులోని కొండయ్యపాళెం గేటు ఎదురుగా ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవనంలో ఆదివారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రంగయ్య మాదిగ స్వచ్ఛంధ:గా చేరడం పట్ల సీమాంధ్ర ఎమ్మార్పీయస్ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రంగయ్య నీతికి నిజాయితీకి కట్టుబడి పని చేసే నాయకుడిగా తాము గుర్తించి సీమాంధ్ర ఎమ్మార్పీయస్‌లోకి స్వాగతించినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రంగయ్య మాదిగ మాట్లాడుతూ తనపై నమ్మకంతో స్వేచ్ఛగా జిల్లా అధికార ప్రతినిధితో పాటు వెంకటగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు అప్పగిస్తూ నియమించిన సుబ్బయ్య మాదిగకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ ధ్యేయంగా అలుపెరగని పోరాటం చేస్తానని, రాజ్యాధికారం మాదిగలకు దక్కాలనే ఏకైక ధ్యేయముతో ముందు వెళ్తామని రాజకీయ ప్రాధాన్యత కోసం పోరాటం చేస్తామని పేర్కొన్నారు. మాదిగ జాతి భవిష్యత్తు, అభివృద్ధి కోసం గ్రామ గ్రామాన పర్య టించి మాదిగల అందరినీ ఏకత్రాటిపై నడిపించడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందు రంగయ్య మాదిగ, బద్దెపూడి వెంకటరావు, తాడిపర్తి రఘు, కామేశ్వరరావు, షేక్ రియాజ్, కన్నె కేశ్వరరావు, నాగార్జున, సూరి, చిరంజీవి, రమణయ్య, ఇంకా పలువురు సీమాంధ్ర ఎమ్మార్పీయస్ నా యకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో మాదిగలు చరిత్ర తిరగరాస్తాం



**నెల్లూరుటౌన్, జూలై 23, ప్రభాతవార్త:** ఎన్నికల్లో మాదిగలు ప్రత్యేకంగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో చరిత్ర తిరగరాయనున్నారని సీమాంధ్ర ఎమ్మార్పీయస్ వ్యవస్థాపక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పందిటి సుబ్బయ్య మాదిగ జోస్యం చెప్పారు. నెల్లూరు నగరంలోని కొండయ్యపాళెం గేట్ సమీపంలో ఉన్న అంబేద్కర్‌భవనంలో ఆదివారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజకీయ పార్టీలు దళితుల్లో ఒక్క సామాజిక వర్గానికి మాత్రమే కొమ్ము కాస్తూ మాదిగలకు అనాదిగా అన్యాయానికి గురి చేస్తున్నారని, అలాంటి పార్టీలకు 2024లో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మాదిగల ఓట్లతో సరైన గుణపాఠం చెప్తామని ఆయన హెచ్చరించారు. రాజకీయంగా ప్రాధాన్యత కల్పించి మాదిగల అభివృద్ధికి పాటుపడే రాజకీయ పార్టీకి రానున్న ఎన్నికల్లో పూర్తి స్థాయి మద్దతు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో రాజకీయంగా మాదిగలకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అయితే శ్రీ పొట్టిశ్రీరాములు ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ స్థానాలు కేవలం దళితుల్లోని ఒక సామాజిక వర్గానికి మాత్రమే అవకాశం కల్పిస్తూ మాదిగలను పూర్తిగా విస్మరిస్తూ ఉన్నారని, అలాంటి పార్టీలకు మాదిగల ఓటు బ్యాంకింగ్‌తోఏ సరైన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. మాదిగలు అమాయకులు కాదని, మాదిగలను ఇప్పటివరకు రాజకీయ పార్టీలో ఓటు బ్యాంకింగ్‌గా వాడుకుంటున్నారని, ఈసారి అలాంటి అవకాశం ఏ పార్టీకి దక్కదని, మాదిగల సత్తా ఏమిటో చూపించేందుకే ఇప్పటి నుంచే గ్రామ గ్రామాన తిరిగ మాదిగలకు రాజకీయ చైతన్యం కల్పించే కార్యక్రమాలు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. అవసరమైతే ఎన్నికల్లో స్వతంత్రంగా పోటీ చేసేందుకు కూడా ప్రణాళిక రూపొందిస్తున్నామని సుబ్బయ్య మాదిగ స్పష్టం చేశారు. జిల్లా కేంద్రమైన నెల్లూరులో బాబు జగ్జీవన్‌రామ్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించి ప్రభుత్వమే హంగులతో బోధన నిర్మాణం కూడా చేపట్టాలని గత కొన్నేళ్ళుగా వచ్చిన ప్రతి జిల్లా కలెక్టరుకు వినతిపత్రాలు అందజేయడమే కాకుండా అధికారంలో ఉన్న మంత్రులకు కూడా తీసుకెళుతున్నప్పటికీ నేటికీ కార్యరూపం దాల్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో సీమాంధ్ర ఎమ్మార్పీయస్ జిల్లా అధికార ప్రతినిధి వెంకటగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ గోవిందు రంగయ్య, బద్దెపూడి వెంకట్రావు, కామేశ్వరరావు, షేక్ రియాజ్, కన్నె కేశ్వరరావు, నాగార్జున, సూరి, చిరంజీవి, రమణయ్య, ఇమ్మాన్యుయేల్, సీమాంధ్ర ఎమ్మార్పీయస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలకు ఉచిత వైద్యాన్ని అందించడం అభినందనీయం



కావలి, జులై 23 ప్రభాతవార్త పేదలకు ఉచితంగా వైద్యంతో పాటు మందులు అందజేయడం ఎంతైనా ప్రశంసనీయమని పలువురు డాక్టర్లు, ప్రముఖులు తెలిపారు. కావలి సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం 5వ ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల కరస్పాండెంట్ బి.అశోక్, డాక్టర్ సుధీర్‌కుమార్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో కావలి ఏరియా వైద్యశాల మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ కామంచి సుబ్బారావు, డాక్టర్ పి.శ్రీధర్, డాక్టర్ పి.శివప్రసాద్, డాక్టర్ సుధీర్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ బెజవాడ రవికుమార్‌లు పాల్గొని మాట్లాడారు. సంయుక్త సేవా సంస్థ ద్వారా 5వ వైద్యశిబిరం విజయవంతమైందన్నారు. కావలి మెడికల్ అసోసియేషన్, రవి నర్సింగ్ హోమ్, కావలి రెడ్‌క్రాస్, జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం నెల్లూరు వారి సహకారంతో జి.వంశి, బి.శ్రీనాథ్, జి.హజరత్, ఐ.శివరఘునాథ్, బి.భాగ్యరాజ్, అనిల్‌కుమార్, నరేష్, యం.సృజన్, టి.శివకుమార్, యం.కృష్ణకిశోర్‌ల దాతృత్వంతో శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాలలో ఈ శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరంలో షుగర్ వ్యాధి నియంత్రణ, బిపి తదితర వ్యాధులపై అవగాహన కల్పించి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

## మహిళాశక్తి మహిళలకు నీరాజనం పలికిన తుమ్మలపెంట ప్రజలు



**కావలి రూరల్, జులై 23 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బా నాయుడు ఆదేశాల మేరకు మహిళా శక్తి మహిళలు కావలి రూరల్ మండలం తుమ్మలపెంట పంచాయతీలోని తుమ్మలపెంటపల్లిపాళెం, చినరాముడుపాళెం, రామచంద్రాపురం, పెదరాముడుపాళెం, సిఎన్‌పురం, కొత్తసత్రం, రాముడిపల్లి గ్రామాలలో ఆదివారం మహిళా శక్తి వాహనంలో పర్యటించారు. తుమ్మలపెంట పం చాయతీలోని ప్రజలు, మహిళలు అడుగడుగునా వారికి నీరాజనం పలికారు. ఇంటింటికి వెళ్లి మహిళాశక్తి మహిళలు కరపత్రాలు పంపిణీ చేశారు. కొత్తసత్రం, పెదరాముడుపాళెం గ్రామాలలో మహిళలతో రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించారు. మాలేపాటి నాయకత్వం వర్ధిల్లాలి, మహిళా శక్తి వర్ధిల్లాలని మహిళలు నినా దాలు చేశారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలో మహిళలకు వున్న సౌలబ్యాలను అర్ధమయ్యేలా వివరించారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావా లంటూ ప్రజలు దీవిస్తూ ఆశీర్వదించిన పసుపు తాడును మహాశక్తిలోని మహిళలకు అందజేశారు. ఈ కార్యక్ర మంలో టిడిపి పట్టణ మహిళా అధ్యక్షురాలు ద్రోణాదుల వాసంతి, రూరల్ మండల అధ్యక్షురాలు వాయిల రుక్మిణమ్మ, కొల్లూరు అశ్వని, పసుపులేటి పద్మ, రాధమ్మ, రోశమ్మ, టిడిపి నాయకులు సోమయ్యగారి రమణ, మస్తాన్, వాయిల కనకయ్య, మోర్ల సురేష్‌గౌడ్, తిరుపతి వెంకయ్య, కాటంగారి గోవిందు, వినోద్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కష్టకాలంలో అండగా ఉన్నవారికి ప్రాముఖ్యత



**నెల్లూరు జూలై 23, ప్రభాతవార్త-వైద్యం** కష్టకాలంలో తెలుగుదేశం పార్టీకి అండగా ఉంటూ పార్టీ జెండా, నాకు అండగా ఉన్నారో వారికి తాను అండగా ఉండడమే కాకుండా పార్టీఅధికారంలోకి రాగానే వారికే మొదట ప్రాముఖ్యతను ఇస్తానని నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో 1, 2, 12 డివిజన్ల టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధిస్తుందన్నారు. వైసీపీని వీడినా తనను ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తారని తెలిసినా 17నెలల అధికారాన్ని కాదనుకుని బయటకి వచ్చానని కోటంరెడ్డి అన్నారు. అనంతరం టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి మాట్లాడుతూ ఎలక్షన్ మేనేజ్‌మెంట్, పోల్ మేనేజ్‌మెంట్‌లో రాష్ట్రంలోనే రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి దిట్టన్నారు. ఈ సమావేశంలో నగర మేయర్ పొట్లూరి స్రవంతి, రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, పఠాన్ సాబిర్‌ఖాన్, మేకల అనిల్, కే చిరంజీవి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, చింతా ప్రభాకర్‌రెడ్డి, అబ్రహం, రామ్మోహనరెడ్డి, జానకిరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీధర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఉచ్చురు సురేష్



**నెల్లూరు జూలై 23, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిలను మాజీ ఇరుకళల పరమేశ్వరీ అమ్మవారి దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబర్లు ఉచ్చురు సురేష్, కందుకూరు వెంకటేశ్వర్లఆచారిలు మర్యాదపూర్వకగా వారిని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఆది వారం కలిసి వారికి శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందచేసి సత్కరించారు. ఈ సందర్భంలో 41వ నుంచి వారికి మద్ధతుగా కోటంరెడ్డి సోదరులకు సంఘీభావం తెలియచేశారు. నాగేశ్వరరావు, మామిడాల మాల్యాద్రి, దువ్వూరు శ్వేతకర్ణ, మధు, చిత్తూరు హరి, కొండపల్లి రమేష్, లక్ష్మయ్యలు పాల్గొన్నారు.

## మణిపూర్ మహిళలపై సామూహిక అత్యాచారం భధ్యత కేంద్రానిదే

**రాపూరు, జూలై23ప్రభాతవార్త** మణిపూర్‌లో మహిళలపై జరిగిన సామూహిక అత్యాచారానికి భాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని రైతు కూలీ సంఘం(ఆంప్ర),స్త్రీ విముక్తి సంఘటనల నాయకులు పేర్కొన్నారు. మణిపూర్‌లో మహిళలపై జరిగిన సామూహికఅత్యాచారాన్ని నిరసిస్తూ వారు ఆదివారం సాయంత్రం రాపూరు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. రైతు కూలీ సంఘం(ఆంప్ర) జిల్లా కార్యదర్శి జి. సునీత మాట్లాడుతూ మే 3వ తేది నుండి మణిపూర్‌లో జాతులు,మతాల మధ్య కేంద్రరాష్ట్ర పాలకులు విద్వేషాన్ని పెంచి పోషింషారని తెలిపారు. అటవీ ఖనిజ సంపదను,కార్పోరేట్ కంపెనీలకు కట్టబెట్టాలని
చూస్తూన్న కేంద్ర,రాష్ట ప్రభుత్వాల కుట్రలకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఆదివాసి తెగల ప్రజలను భయపెట్టేందుకుమేజారిటీగా వున్న మేయిటీలను రెచ్చగొట్టారన్నారు. కుకి,నాగి గిరిజన ప్రజానికంపై ఈ మేయిటీలతో దాడులు చేయించరన్నారు.గిరిజన గ్రామాలను తగులబెట్టించారని దీంతో వందమందికి పైగా గిరిజనులను హతమార్చరని,గ్రామాలనుండి వెల్లిపోతున్న ఇద్దరు మహిళలను పట్టుకుని బట్టలూడదీసి నగ్నంగా ఊరేగించి సామూహింగా అత్యాచారం చేశారన్నారు.ఇదంతా పోలీసుల సమక్షంలోనే జరగడం సిగ్గుచేటని వారు పేర్కొన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దన్నుతో జరిగినఈ సంఘటనకు నైతిక భాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని వారు తెలిపారు. ఈ ర్యాలీలో స్త్రీ విముక్తి సంఘటన జిల్లాకార్యదర్శి పి. కోండమ్మ, అధ్యక్షురాలు ఆర్.రత్నమ్మ, రాష్ట కమిటీ సభ్యురాలు కె.అజిత,రైతు కూలీ సంఘం నాయకులు ఆర్.సుబ్బరాయులు,వి.వి. రమణయ్య తదదితరులు వున్నారు.

## జనసేనలో చేరిక కొత్తవంగల్లు యువత



**కొడవలూరు జులై23 ప్రభాతవార్త-** కోవూరు నియోజకవర్గం, కొడవలూరు మండలం కొత్త వంగల్లు గ్రామం, ఆ పరిసర ప్రాంతాలనుండి సుమారు 100మందికిపైగా యువత ఆదివారం జనసేన పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిక వారికి జనసేన జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్, కాపు సంక్షేమసేన జిల్లా అధ్యక్షులు సుధా మాధవ్‌లు కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గునుకుల మాట్లాడుతు కొవ్వూరు నియోగకవర్గంలో ఎమ్మెల్యేపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. ఇందుకు ప్రత్యక్ష్య నిదర్శనమే తమ పార్టీలో యువత భారీగా చేరటమన్నారు. స్థానికంగా ఇసుక మాఫియా, గ్రావెల్‌దోపిడీ, ఇళ్లస్థలాల్లో అవినీతి, షుగర్ ప్యాక్టరీ బకాయిలు, కోవూరు కలుజు నిర్మాణం, ఆక్వారైతుల నష్టపరిహారం, వరదసమయంలో పంట నష్టం, చెరవుకట్టలపై స్థలాల ఆక్రమణ, ప్రభుత్వ వైద్యశాలకు కనీస వసతులు, రోడ్ల నిర్మానం వంటి అనేక సమస్యలు తాండవిస్తుంటే స్థానిక ఎమ్మెల్యే ప్రసన్న మాత్రం తమ అధినేత పవన్‌కళ్యాణ్‌పై వ్యక్తిగత విమర్శలు చేస్తూ కాలం వెల్లదీస్తున్నారన్నారు. దమ్ముంటే ప్రజా సమస్యలను నిలదీసిన తమ అధినేత ప్రశ్నలకు సమాధానం చెప్పాలని ప్రజలకు మంచి చేయ్యాలని సూచించారు. అంతేగానీ ఇలా ఇష్టమొచ్చినట్లు దోచుకోవటం సరైన పద్దతి కాదన్నారు. రానున్న రోజుల్లో కోవూరు నియోజక వర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషిచేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాద్యక్షులు బద్దెపూడి సుధీర్, నాయకలు భక_త్వత్సలం, అన్నమయ్య, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## నాట్యం చేస్తూ 3.36 గంటల్లో అరుణాచల గిరి ప్రదక్షణ పూర్తిచేసిన భవ్యహాసిని



**నెల్లూరు, జులై23 ప్రభాతవార్త-విద్య** నెల్లూరు నగరానికి చెందిన భరతనాణ్య కళాకారిణి చాన్నారి నల్లంగు భవ్యహాసిని ఆ ఆరుణాచలనేషుని చెంత అద్భుతంగా ప్రతిభను చాటింది. 14 కిలోమీటర్లు ఉండేఅరుణాలచ గిరి ప్రదక్షణను సాదారణ మను షులు చేయ్యాలంటేనే సుమారు 4నుండి ఐదు గంటల సమయం పడుతుంది. కానీ భవ్యహాసిని ఆదివారం తెల్లవారుజామున 5గంటల 20 నిము షాలకు భరతనాణ్యం చేస్తూ గిరి ప్రదక్షిణను ప్రారం భించి ఉదయం 8.56 నిముషాలకు ముగించి అరుణాచలేషుని దర్శనం గావించింది. సుమారు 3 గంటల 36 నిముషాలు నిర్విరామంగా నాణ్య మాడుతూ గిరి ప్రదక్షణ పూర్తి చేయటం పట్ల పరువురు నగర వాసులు,ఆద్యాత్మిక వేత్తలు ఆమెకు శుబా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నృత్యకారిని తల్లిదండ్రులు చెంచులక్ష్మీ, సునీల్ కుమార్‌లు మాట్లాడుతు తమ కుమారైపై శివుని కరుణ ఉందన్నారు. ఎంతో కష్టసాద్యమైన ఈ సాధననుతమ కుమారై పూర్తిచేటయం సంతోషంగా ఉందన్నారు. ఇటీవల తాము తిరుమల కొండపైకి నృతమాచరిస్తూ చేరుకోవాలని ప్రయ త్నించటం జరిగిందన్నారు. అలాగే నెల్లూరు నగరంలోని ఆరు పుణ్యక్షేత్రాల్లో ఒక్కో క్షేత్రంలో గంట పాటూ నిర్విరామంగా నత్యం ఆచరించటం జరిగిందన్నారు. ప్రస్తుతం 3.36 గంటల్లో గిరి ప్రదక్షణ పూర్తిచేయటం సంతోషంగా ఉందన్నారు. తమ చిన్నారిని ఆదరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాదీప్తి కామాక్షి సు బ్రహణ్యం, అవెన్యూ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన లయన్స్ క్లబ్ బుచ్చి కమీటి

### బుచ్చి లయన్స్‌క్లబ్ సేవలు ప్రశంసనీయం : బయ్యా రవికుమార్




**బుచ్చి జులై 23 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం లయన్స్‌క్లబ్ నూతన ప్రెసిడెంట్ పైడారవి ఆద్వర్యంలో ఆది వారం మొక్కలు నాటారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిధి పాస్టు గవర్నర్ బయ్యా రవికుమార్ పాల్గొ న్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతుబుచ్చిరెడ్డిపాళెంలో లయన్స్‌క్లబ్ ఏర్పాటు చేసినప్పటి నుండి అ ద్భుతమైన సేవా కార్యక్రమాలు చేస్తున్నారని అభినందించారు.మొక్కలు నాటే కార్యక్రమం అద్భుతమైన కార్యక్రమం అని ఇటువంటి కార్యక్రమం చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. పినాకిని చైర్మన్ శరత్‌బాబు మాట్లాడుతు పైడా రవీంద్రబాబు నేతృత్వంలో మొక్కలు నాటే కార్యక్రమం చాలా ఆనందంగా ఉందని చెప్పారు.ప్రస్తుతం పర్యావరణ పరిస్థితులలో మొక్కలు చాలా అవసరమని తెలిపారు.బుచ్చిరెడ్డిపాలెం లయన్స్‌క్లబ్ మెంబర్లు సేవా కార్యక్రమాలు చేయడంలో ముందుంటారని ఆయన ప్రశంసిం చా రు.ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ మాజీలు,ప్రస్తుత మెంబర్లు తెల్లనాకుల వెంకటేశ్వర్లు,గాదంశెట్టి సత్యం, దర్శిబాలు,తన్నీరు సుధాకర్, బి.వెంకటేశ్వర్లు ( బిఎం), తిరివీధి రాజేంద్ర ప్రసాద్, దర్శి చిననరసింహులు, ఇనుగూరు సుబ్బారావు, రామచంద్రయ్య,మాదవ్, తదితరులు పాల్గోన్నారు. పలు చోట్ల మొక్కలు నాటారు.

## శ్రీచైతన్య విద్యాసంస్థల ఫౌండర్ "బిఎస్.రావు" కి ఘన నివాళి



**నెల్లూరు, జులై23 ప్రభాతవార్త-విద్య** శ్రీచైతన్య విద్యాసంస్థల ఫౌండర్ డాక్టర్ బిఎస్.రావు సంతాప సభను ఆదివారం నగరంలోని స్థానిక ధనలక్ష్మీపురం శ్రీచైతన్య పాఠశాలలో నిర్వహించారు. శ్రీచైతన య పాఠశాలల ఏజిఎం కొండారెడ్డి, శ్రీకాంత్, జూనియర్ కళాశాలల ఏజిఎం శ్రీరామ్, విద్యాసంస్థల సిబ్బంది బిఎస్. రావు చిత్రపటానికి పూలమాలలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఏజిఎం కొండారెడ్డి మా ట్లాడుతు భారత దేశం గరి ్వంచదిగి స్థాయిలో శ్రీచైత్య విద్యాసంస్థలను నిలిపేందుకు ఫౌండర్ బిఎస్‌రావు చేసిక కృషి మరువలేనిదని, ఆయన లేని లోటు తీరనిదని ఆవేదన వ్యక్తంచేశారు. జూనియర్ కళాశాలల ఏజిఎం శ్రీరామ్ మాట్లాడుతు విజయవాడలో 56మందితో ప్రారంభమైన శ్రీచైతన్య విద్యాసంస్థ నేడు దేశవ్యా ప్తంగా వందల బ్రాంచీలను లక్షలమంది విద్యార్థులకు కలిగి విద్యారంగంలో నెంబర్1గా నిలిచిందన్నారు. ఇందుకు ఫౌండర్‌మరియు చైర్మన్ రావు కృషి మరువలేనిదని, ఆయన ఆశయసాధనకోసం తాము ప్రతినిత్యం పాటుపడతామని తెలిపారు. అనంతరం నగరంలోని శ్రీచైతన్య పాఠశాలల ప్రిన్సిపాల్స్, సిబ్బంది ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వినయ్, బాషా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నందవరం రోడ్డుకి 9 కోట్లు



**ఉదయగిరి జులై 23 ప్రభాతవార్త** నియోజకవర్గర కేంద్రమైన ఉదయగిరికి మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని ఇంచార్జిగా నియమించిన తరువాల నియోజకవర్గం మీద గట్టిపట్టు సాధిస్తున్నారు. తన పని తాను చేసుకొని పోతు అబివృద్ది పనుల మీద దృష్టి సారించారు.ఎన్నో సంవత్సరాలుగా అభివృద్దికి నోచుకోని నందవరం టు నందిపాడు రోడ్డు మేకపాటి రాజగోపాల్‌రెడ్డి చొరవతో మహార్దశకు నాంది పలికింది.మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి లతో కలిసి జాతీయ రోడ్డు విభాగానికి చెందిన అదికారులతో సమావేశం ఏర్పాటు చేసి తగిన ప్రాతిపదికలతో టెంటర్లు పిలవడం జరిగింది. 30 కిలోమీటర్ల ఈ రోడ్డుకి 9 కోట్ల రూపాయాలు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని వారు తెలిపారు.మేకపాటి రాజగోపాల్‌రెడ్డి నియోజకర్గంలోని పార్టీ పరంగా గట్టిపట్టు సాదిస్తునే అభివృద్ది మీద దృష్టి వసారించడం నియోజకర్గ ప్రజలకు సంతోషాన్ని కలిగించింది. జగనన్న సురక్ష ,గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాలతో ప్రజలతో మమేకమౌతు పార్టీలో ఉన్న చిన్న చిన్న అసమానలతో కార్యకర్తల మద్యనాయకుల మద్య సయోధ్య చేస్తు పార్టీని ముందుకు తీసుకొని వెళుతున్నారు.అనేక సంవత్సరాలుగా ఏ నాయకులు చేయనటువంటి ప్రజలకు అవసరమై పనులను చేస్తు మేకపాటి తన ముద్రను ప్రజలలో చిరస్థాయిగా నిలుపుతున్నారు.ముందుముందు రోజులలో నియోజకవర్గ సమస్యలను పరిష్కరించే దిశంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని వైసిపి పార్టీని ఉదయగిరి నియోజకర్గంలో అత్యధిక మోజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామని అన్నారు.2024లో ఉదయగిరి తాను గెలిచిన తరువాత ఉదయగిరిని మరింత అభివృద్ది దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లికృషి చేస్తామన్నారు.ఈ సందర్భంగా నందవరం రోడ్డును మంజూరు చేయించిన వైసిపి నాయకులు,కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.

## కాలువలో స్కూల్ బస్సు బోల్తా- ఉపాధ్యాయులకు స్వల్పగాయాలు



**సంగం జులై 23 ప్రభాతవార్త** సంగం మండలంలోని అరవపాళెం వద్ద ఆత్మ కూరు శ్రీచైతన్య ఇంగ్లీషు మీడి యం స్కూల్ రేబాల-నాగమాంబాపురం పంట కాలువలో పడిపోయింది.ఈ సంఘటనలో ఉపాధ్యాయులకు స్వల్పగాయాలు అయ్యాయి. పోలీసుల వివరాల మేరకు ఆత్మకూరు శ్రీచైతన్య స్కూల్ ఉపాధ్యాయులు వారి చైర్మన్ శ్రద్దాంజలి కార్యక్రమానికి నెల్లూరులోని ధనలక్ష్మీ పురంకి వెళ్లే వచ్చే క్రమంలో ఈ సంఘటన జరిగింది. కొంతమంది ఉపాధ్యాయులను సంగం మండలం జెండాదిబ్బ గ్రామంలో దించి అరవపాళెం మీదుగా హైవేలోకి వస్తున్న క్రమంలో బస్సు అదుపు తప్పి బోల్తాపడింది. వెంటనే సమీపంలో ఉన్న జెండాదిబ్బ సచివాలయ కన్వీనర్ శంకరయ్య, అరవపాళెం యువకులు బస్సుపైకి ఎక్కి అందులో వున్న మహిళా ఉపాధ్యాయులను బయటకు తీసి వారిని మరొక బస్సులో తరలించారు.సంఘటన జరిగిన సమ యంలో బస్సులో 22 మంది మహిళా ఉపాధ్యాయురాళ్ళు ఉన్నారు. అయితే బస్సులో పిల్లలు లేకుండా ఉండడం,రోడ్డుపక్కనే ఉన్నన సదరన్ చానల్‌లో కాకుండా పంటకాలువలో పడ డంతో పెద్ద ప్రమాదం తప్పింది.ఏమాత్రం సదరన్ చానల్‌లో పడివుంటే పెద్ద ప్రమాదం జరిగి ఉండే ది.బస్సు పంటకాలువలో పడిపోవడానికి గల కారణం అర్దం కావడంలేదు. సంగం హెడ్‌కానిస్టేబుల్ అంకయ్య సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అపస్మా ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు




**నెల్లూరు, జులై23 ప్రభాతవార్త-విద్య** జిల్లా ఉపసా ్మ ఆద్వర్యంలో ఆదివారం నగరంలోని స్థానిక పాం ధ్సారధినగర్‌లో సద్గురు సిల్వర్‌ఓక్స్ పాఠశాలలో ప్రైవేట్‌స్కూల్స్ పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణా తరగ తులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వ తరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. మారుతున్న పాఠ్యాంశాలపై ఉపాధ్యాయులకు శిక్షణా తరగు తులు నిర్వహించటం అభినందనీయమన్నారు. అలాగే శిక్షణా తరగతుల్లో రాష్ట్రంలోని ప్రఖ్యాతిగాంచిన రిసో ర్స్ పర్సన్స్ పాల్గొనం గర్వకారణమన్నారు. అందరూ ఉపాధ్యాయులు ఈ శిక్షణా తరగుతులను సద్విని యోగం చేసుకోవాలని కోరారు. అపస్మా జిల్లా అధ్యక్ష్య కార్యదర్శులు నేలనూతల శ్రీధర్, వెంకటరామయ్యలు మాట్లాడుతు సుమారు 250 మంది ఉపాధ్యాయులకు 9,8,67 తరగతుల్లో పాఠ్యాంశాల్లో చోటుచేసుకున్న మార్పులపై నేడు శిక్షణా తరగతులు నిర్వహించటం జరిగిందన్నారు. ఈ శిక్షణలో ఎన్ఎస్‌కు కాకినాడ డేవిడ్ ప్రసాద్, మ్యాథ్స్‌కు విజయాద సోమశేకర్, వెంకటగిరి భాస్కర్‌రెడ్డి, ఇంగ్లీషుకు నగరానికి చెందిన రాజా రత్నం, గుంటూరు సిఎస్‌కు చెందిన నాగేశ్వరరావు స్టేట్ రిసోర్స్ పరస్స పాల్గ్గొనటం ఎంతో గర్వకా రణమన్నారు. ఈ తరగతులు విజయవంతానికి కృసిచేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ముఖ్యఅ తిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డిని అసోసియేషన్ సభ్యులు పూల మాలలతో, శాలువాలు కప్పి ఘ నంగా సత ్కరించారు. ఈ కార్యక్రమంలో అపస్మా రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు నేతాజీ సుబ్బారెడ్డి, సలహా దారుదు సొరిరెడ్డి, ఉపాధ్యక్షులు సిహెచ్‌వి.రమనారెడ్డి, సహాయకార్యదర్శి భాస్కర్‌రెడ్డి, కోశాధికారి కృషా ్ణరావు, రామ్మెహన్ రెడ్డి, రమేష్, అభిషేక్‌రెడ్డి, తదితరలు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ఓలింపిక్‌డే 4కె రన్



**నెల్లూరు, జులై23 ప్రభాతవార్త-విద్య** జిల్లా ఓలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణం వద్ద నుండి నిర్వహించిన ఓలింపక్‌డే 4కె రన్-2023 ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా మాజీమంత్రి, వెంకటగిరి ఎమ్మెల్యే,జిల్లా ఓలింపిక్ అసోసి యే షన్ గౌరవాధ్యక్షులు ఆనం రామనారాయణరెడ్డి పాల్గొని జెండా ఊపి రన్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు నేటి యాంత్రిక జీవితంలో చిన్న తనం నుండే అనేక శారీరక రుగ్మ తులకు ప్రజలు గురి అవుతున్నారన్నారు. దీనిని నివారించేందకు ప్రత ఒక్కరు వ్యాయామం,నడక, ఈత వంటి వాటిని జీవిన విధానంలో భాగం చేసుకోవాలన్నారు. క్రమం తప్పని వ్యాయామంతో శారీరక గుర్మ తులు దరిచేరకుండా రక్షించడతామన్నారు. నగరంలో 4కె రన్ నిర్వహించటం, ఇందులో ఇంతమంది పుర ప్రముకులు, క్రీడాకారులు, మహిళలు పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. ఏసీసుబ్బారెడ్డి సేడియం నుం డిప్రారంభమైన రన్ కరెంటు ఆఫీసు సెంటర్ వేదాయపాలెం సెంటర్‌ల మీదుగా నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి బొమ్మ వద్దనుండి తిరిగి ఏసీస్టేడియం వరకు నిర్వహించారు. ఈ రన్‌లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన ఆరు మంది స్త్రీ_, పురుషులకు వేరు వేరుగా ప్రథమ బహుమతిగా రూ.3000, ద్వితీయ బహుమతిగా రూ.2000, తృతీయ భహుమతిగా రూ.1000 అందజేశారు. అలాగే కన్సోలేషన్ బహుమతులుగా ఆరు మంది విజేతలకు ఒక్కొక్కరికి రూ.500 ను బహూకరించారు. అనంతరం అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనపరిచిన 7మంది క్రీడాకారులను ఓలింపింక్ అసోసియేషన్ తరపున గుర్తించి వారికి శాలువాలు కప్పి పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఓలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఆనం మహేష రెడ్డి, కార్యదర్శి కొణిగేటి గురుప్రసాద్, సభ్యులు ఆనం రామకిషోర్‌రెడ్డి, ఆనం రంగమయూర్‌రెడ్డి, మహబూబ్‌బాషా, డిఎస్‌డిఓ నాగరాజా కుమారి, చీఫ్‌కోచ్ ఆర్‌కె.యతిరాజ్, సూపరింటెండ్ విజయ్‌కుమార్, క్రీడాసంఘాల ప్రతినిధులు సుంకర మధు, సనత్‌కుమార్, గాదం శ్రీనివాసులు, పావురాల వేణు, గిరి ప్రసాద్, అరిగెల విజయ్‌కుమార్,వెంకటేశ్వరులు, మేకల చంద్రశేఖర్, సుబ్బారావు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## పేద ప్రజల ప్రాణాలంటే అలుసా : సోమిరెడ్డి తీవ్ర విమర్శ




**పొదలకూరు జులై 23 ప్రభాతవార్త** నెల్లూరు జిజిహెచ్‌లో పేదల ప్రాణాలు కోల్పోయిన ఘటనపై అదికారులు వ్యవహారించిన తీరు అత్యంత భాదాకరమనిమాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు.పొదలకూరు పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించేందుకు ఆదివారం ఆయన విచ్చేశారు.కార్యక్రమం అనంతరం ఆయన మాట్లాడుతు పేదల ప్రాణాలు అంటే జిల్లా కలెక్టర్‌కి లెక్కలేదా ఇటువంటి దారుణమైన ఘటన ఎప్పుడు చోటు చేసుకోలేదని రోగుల ప్రాణాలు కోల్పోవడం సర్వసాధారణమనే దోరణలో కలెక్టర్ మాట్లాడడం దురదృష్టకరమని అన్నారు. రోగులు పరిస్థితి పరిశీలించేందుకు వచ్చిన కలెక్టర్ పట్టుమని పది నిమిషాలు కూడా ఆసుపత్రిలో నిలబడలేరా అని ఇంతకంటే మీరు చేసే రాచకార్యాలు ఏమున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.పేదలు ప్రాణాలు కోల్పోతే మీరు వాడుతున్న బాష ఏమిటో మీకు అర్ధమౌతుందా కనీసం ఆ కుటుంబాలపై సానుభూతి కూడా చూపలేదని నిలదీశారు. ప్రజల డబ్బులతో జీతాలు వసతులు వాహన సౌకర్యాలు పొందుతు ఆ పేదల ప్రాణాలు కాపాడరా ! వారంటే లెక్కలేదా ? ఈ తీరు బాధకరమని అన్నారు.పెద్ద ఆసుపత్రిలో జరిగిన ఘటనపై వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు విచారణ జరపాలని వాస్తవాలు ముందుంచాలని ఆయన డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో పొదలకూరు మండల టిడిపి అధ్యక్షులు తలచిరు మస్తాన్‌బాబు, పట్టణ అధ్యక్షులు బొద్దులూరు మల్లికార్జుననాయుడు,టిడిపినాయకులు పొట్టి సుధాకర్, అమర్తలూరు చెంచయ్య,పిన్నమనేని ప్రభాకర్,ఆకులూరు విజయ్, రాజశేఖర్, కృష్ణయాదవ్, తదతరులు పాల్గొన్నారు.